క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

అర్వపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, కళాశాలలో మ్యాథ్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులు బోధించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రమీల బుధవారం ఓ ప్రకటనలో కోరారు. సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ ఇంగ్లిష్, బీఈడీ, టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఈనెల 15న ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకుని పాఠశాలకు రావాలని తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా బ్రహ్మం



నియామక పత్రం అందజేస్తున్న రాంప్రభు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన వంగరి బ్రహ్మంను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు తెలిపారు. బుధవారం పట్టణంలో బ్రహ్మంకు ఆయన నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, బీసీల సమస్యలపై పోరాడుతానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్యామ్, ఉపేందర్, యాదగిరి, సోమకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి

నాగారం : ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాల కోసం చేసుకున్న దరఖాస్తులకు ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మల్లేపాక రవీందర్ మాదిగ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలు ఆరు గ్యారంటీల్లోని గ్యాస్, విద్యుత్ సబ్సిడీ రాక ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ఆయన వెంట నరాల నాగయ్య, మల్లేపాక దుర్గయ్య, శ్రీరాములు, ప్రవీణ్, అవిలయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

అర్వపల్లి : మిషన్ భగీరథ పథకంపై నిర్వహిస్తున్న సర్వేను పంచాయతీ కార్యదర్శులు పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో బుధవారం ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. మరో ఏడు రోజుల్లో సర్వేను పూర్తి చేయాలన్నారు. రోజుకు 50ఇళ్ల చొప్పున కార్యదర్శులు సర్వే చేయాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి ఉపేందర్‌రావ్, సిబ్బంది ఉన్నారు.

మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి



రోడ్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలోని 1వ, 2వ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం కోసం అధికారులతో చర్చించారు. ఆమె వెంట కౌన్సిలర్లు వై.నరేష్, జి.భాస్కర్, సీహెచ్.హన్మంతు తదితరులు ఉన్నారు.

ఖాళీలను భర్తీ చేస్తాం

సాక్షి ఎఫెక్ట్..

అర్వపల్లి : 'అర్వపల్లి పీహెచ్‌సీలో సిబ్బంది కొరత' అనే శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు బుధవారం స్పందించారు. ఈ కథనాన్ని చూసిన కలెక్టర్ వెంకటరావ్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి కోటాచలంను ఆదేశించారు. రెగ్యులర్ డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండటంతో తాత్కాలికంగా డిప్యుటేషన్‌పై డాక్టర్‌ను నియమించి వైద్య సేవలందిస్తున్నామని డీఎంహెచ్‌ఓ తెలిపారు. డాక్టర్ పోస్టుల భర్తీలో భాగంగా మరో డాక్టర్‌ను నియమిస్తామన్నారు. అలాగే ఇద్దరు సూపర్‌వైజర్‌ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వైద్యసిబ్బంది బదిలీలు, ప్రమోషన్లలో భాగంగా ఈ పోస్టులను కూడా భర్తీ చేస్తామన్నారు. అలాగే ఎన్‌క్యూఏఎస్ నిధుల బడ్జెట్ మంజూరు కాగానే అర్వపల్లి పీహెచ్‌సీకి సంబంధించిన నిధులను విడుదల చేస్తామన్నారు.

అధ్వానంగా ఎస్సారెస్పీ కాలువలు

- కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండిన వైనం
- నీటి విడుదల సమయంలో ఎక్కడికక్కడ నిలిచిపోతున్న నీరు
- చివరి భూములకు అందక ఇబ్బందులు
- ఈ సీజన్‌లోనైనా మరమ్మతులు చేయించాలని రైతుల వినతి



తిమ్మాపురం శివారులో కంపచెట్లతో నిండిపోయిన 71డీబీఎం కాలువ



ఉయ్యలవాడ సమీపంలో మైనర్ కాలువ

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సాగునీరందించే ఎస్సారెస్పీ కాలువలు అధ్వానంగా మారాయి. ఎస్సారెస్పీ రెండోదశ పరిధిలోని 69,70,71 డీబీఎం కాలువల ద్వారా నియోజకవర్గంలోని సుమారు 1.20లక్షల ఎకరాలకు పైగానే వ్యవసాయ భూములకు గోదావరి జలాలు అందనున్నాయి. అయితే మెయిన్ డిస్ట్రిబ్యూటర్లతో పాటు మైనర్, సబ్‌మైనర్ కాలువలు కొన్నేళ్లుగా ఎలాంటి మరమ్మతులకు నోచుకోకపోవడంతో కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండి చివరి భూములకు నీరు అందని పరిస్థితి నెలకొంటుంది.

మరమ్మతులు లేక సగం నీరు వృథా..

అయితే ప్రస్తుత వానాకాలం సీజన్ వ్యవసాయ పనులు ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. గోదావరి జలాలు విడుదల చేసిన ప్రతి సారి కాలువలు సరిగా లేక సగం నీరు వృథా అవుతున్నాయి. ఈసారైనా నీరు వదలకముందే తాత్కాలికంగానైనా మరమ్మతులు చేయించి కంపచెట్లను, వ్యర్థాలను, మట్టిని తొలగించి సాఫీగా నీరు వచ్చేలా చూడాలని అన్నదాతలు సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్నారు. కాలువలు నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతుకు నోచుకోక నీరు ముందుకు సాఫీగా సాగే అవకాశం కనిపించడం లేదు. దీంతో చివరి భూములకు నీరు అందని పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువకు లైనింగ్ పనులను చేపట్టాలని, ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేసి నీటిని విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోతుంది



"ఎస్సారెస్పీ కాలువల్లో కంపచెట్లు, వ్యర్థాలు నిండిపోయి గోదావరి జలాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. ఈ సీజన్‌లో నీళ్లు వదిలే వరకైనా కాలువలకు తాత్కాలికంగా మరమ్మతులు చేయించాలి.

– కడారి నరేష్, రైతు, అర్వపల్లి

ప్రతిపాదనలు పంపాం



"ఎస్సారెస్పీ కాలువల మరమ్మతులు, లైనింగ్ కోసం గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. గోదావరి జలాలు వదిలిన ప్రతిసారీ చివరి భూముల వరకు నీరుచేరేలా తగు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే లైనింగ్ చేపట్టడంతో పాటు మరమ్మతులు చేయిస్తాం.

– సత్యనారాయణ, నీటిపారుదలశాఖ డీఈఈ

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

తుంగతుర్తి : అధికారులు సమన్వయంతో పనిచేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పైపులైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. వర్షకాలంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎరువులు, విత్తనాలు దుకాణాలను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ భీంసింగ్, ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యావలంటీర్, స్కావెంజర్‌కు వేతనాలు అందజేత



పాఠశాలలో వలంటీర్‌కు వేతనాలు అందజేస్తున్న వైస్‌ఎంపీపీ మణిమాల

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2023–24 విద్యాసంవత్సరంలో హిందీ బోధించిన వలంటీర్, అదే విధంగా పాఠశాల స్కావెంజర్‌కు స్థానిక వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల బుధవారం తమ సొంత నిధులతో వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు విద్యావలంటీర్‌ను నియమించినట్లు తెలిపారు. తన సొంత నిధులతో రూ.1,10,000 వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.కిష్టయ్య, ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, ధారం నాగారాజు, ఎల్.సుగుణ, రామచంద్రయ్య, అవిలేను, గ్రామకార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు కేటాయించాలని లబ్ధిదారుల ధర్నా



సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

భానుపురి (సూర్యాపేట) : ఎన్నికల ముందు మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ కాలనీ మూడో ఫేజ్‌తో పాటు కేసారం గ్రామశివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం తమకు మంజూరు పత్రాలు ఇచ్చిందన్నారు. అధికారుల అలసత్వం, ఎన్నికల కోడ్ కారణంగా అద్దె ఇళ్లల్లోనే ఉంటున్నామని, ఎన్నికలు ముగిసినందున వెంటనే ఆ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తే బుధవారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్దకు వస్తే అధికారులు సర్వే చేసి కేటాయిస్తారని చెప్పారని తెలిపారు. తాము అధికారుల కోసం వేచిచూసినా ఫలితం లేదన్నారు. అనంతరం ఆర్డీఓ వేణుమాధవ్‌రావు మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు అన్నీపూర్తి కాలేదని, సంబంధిత అధికారులతో మాట్లాడి కేటాయిస్తామని తెలిపారు. అయితే లబ్ధిదారులు అంగీకరించలేదు. తమకు ఇళ్లను కేటాయించిన తర్వాతనే అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తిచేసి ఇవ్వాలన్నారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లోనే నిర్ణయం తీసుకుంటామని ఆర్డీఓ హామీఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



వినతిపత్రం ఇస్తున్న బీసీ సంఘం నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : రాష్ట్రంలో కులగణన జరిపి గ్రామపంచాయతీ రిజర్వేషన్లు 42శాతం పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించే విధంగా చూడాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన తరువాత జనాభా లెక్కల్లో కులగణనతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతామని ఎన్నికల హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రతి మండలంలో బీసీల ఆత్మగౌరవ భవనాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, సుంకరి కిరణ్‌కుమార్, మేరు సంఘం మండల అధ్యక్షులు గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, మూల మహేష్‌గౌడ్, వంగరి సోమకృష్ణ, తాళ్లపల్లి లింగయ్య, గూడూరు మధు, రామగిరి ఉపేందర్, రామగిరి మహేందర్, తరుణ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం మండల తహసీల్దార్ వినోద్‌కుమార్‌కు, ఎంపీడీఓ హసీంలకు బాలల హక్కుల పరిరక్షణ వేదిక, మహిళా జెండర్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. పాఠశాలల్లో సరైన వసతులు లేకపోవడంతో పిల్లలు బడులకు వెళ్లేందుకు ఇష్టపడడంలేదని, కొందరు అప్పులు చేసి మరీ ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, నీటివసతి, విద్యుత్ సౌకర్యంతో పాటు స్కావెంజర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఎంవీఎఫ్ మండల ఆర్గనైజర్లు వత్సవాయి లలిత, నాయిని సైదులు, జయలలిత, జెండర్ కమిటీ సభ్యులు, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : నకిలీ విత్తనాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ బి.వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో పోలీస్ కళాజాత నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో శాంతిభద్రలతకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు, సైబర్‌నేరాలు, సోషల్ మీడియా, ఇంటర్‌నెట్‌పై కళా బృందం ఆటాపాటతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మట్టపల్లి గురులింగం, మొండికత్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు సంత వేలం పాట

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే వారాంతపు సంత వేలం పాటను ఈనెల 13న నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి దేశమల్ల అనిల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో రూ.2లక్షలు డిపాజిట్ చేసి పాల్గొనాలన్నారు.

కౌలుకు ఆలయ భూముల వేలం

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని దేవాలయ భూముల కౌలు వేలం పాట బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి కుశలయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని ఆలయ భూమి 100.20 ఎకరాలకు సంబంధించి వేల నిర్వహించినట్లు, వేలంలో గ్రామానికి చెందిన కనకటి నగేష్ రూ.10లక్షల 55వేలకు భూమిని కౌలుకు దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్‌వీ క్రికెట్ అకాడమీ జట్టు గెలుపు

సూర్యాపేట టౌన్ : హైదరాబాద్‌లోని కొంపల్లిలో ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు జరిగిన తెలంగాణ మొదటి క్రికెట్ క్లబ్ టోర్నమెంట్‌లో సూర్యాపేటకు చెందిన ఎస్‌వీ క్రికెట్ అకాడమీ టీం విజేతగా నిలిచినట్లు కోచ్ వి.సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్ అవార్డులు కూడా పొందినట్లు వెల్లడించారు.

హరితహారం పనులు ముమ్మరం చేయాలి

అర్వపల్లి : హరితహారంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటడానికి గుంతలు తీసే పనులు ముమ్మరం చేయాలని ఉపాధిహామీ ఏపీఓ చిలుక ఉపేందర్ కోరారు. బుధవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం, అర్వపల్లి గ్రామాల్లో మొక్కలు నాటేందుకు కూలీలు గుంతలు తీసే పనులను ఆయన ఆయన పరిశీలించి మాట్లాడారు.

విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

- జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక



తుంగతుర్తిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక



తుంగతుర్తి : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్



సూర్యాపేటటౌన్ : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



నాగారం : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య, వైస్‌ఎంపీపీ మణిమాల

తుంగతుర్తి : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండాగాని కవిత రాములుగౌడ్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ భీంసింగ్, ఎంఈఓ బోయిని లింగయ్య, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్య సమాజంలో చాలా గొప్పది : ఎమ్మెల్యే మందుల సామేల్

విద్య సమాజంలో చాలా గొప్పదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం విద్య పట్ల నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, నాయకుడు ఒక్కొక్కరు ఒక్కొక్క విద్యార్థి చొప్పున పాఠశాలలో చేర్పించాలన్నారు. తాను 60మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించానని అన్నారు. అలాగే పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి కుళాయిలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజ్, డీఈఓ అశోక్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ బీంసింగ్, ఎంఈఓ బోయిని లింగయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ యాకలక్ష్మి, హెచ్‌ఎంలు గురువయ్య, మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఆయన అందజేసి మాట్లాడారు. చదువుకోవాలనే పట్టుదల ఉండాలని, ప్రతి రోజు విధిగా పాఠశాలకు రావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్డీఓ వేణుమాధవరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, విద్యాశాఖ ఏడీ శైలజ, పాఠశాల హెచ్‌ఎం గోలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కందగట్ల జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ హసీం, విద్యాధికారి ధారాసింగ్, హెచ్‌ఎం రామాంజనేయులు, ఏపీఎం మంజుల, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ లక్ష్మమ్మ, అనసూర్య పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌లను పంపిణీ చేశారు. అలాగే నాగారం ప్రాథమిక పాఠశాలలో పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంచి స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ధార శ్రీనివాస్, ఎంఈఓ బి.బాలునాయక్, నోడల్ అధికారి వాసం ప్రభాకర్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పల్స వెంకన్న, ఎం.నారాయణ, పీఎస్ హెచ్‌ఎం వర్దెల్లి మల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీటీసీ మామిడి అనిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల, సీతారాంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీఎం సివిల్ సప్లయి రాములు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంఈఓ నకిరేకంటి రవి, ఎంపీఓ నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సంఘబంధాల వీఓఏలు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు కోరారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్, కౌన్సిలర్లు వై.నరేష్, హన్మంతు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్వపల్లిలోని ఎమ్మార్సీలో మండలంలోని పాఠశాలలకు పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. అలాగే తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో కాంప్లెక్స్ హెచ్‌ఎం వర్దెల్లి కృష్ణయ్య పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంఈఓ బాలునాయక్, నాయబ్ తహసీల్దార్ జానీస్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఎంఎన్‌ఓ డి.యల్లయ్య, ఏపీఎం వలిశెట్టి మల్లేష్, హెచ్‌ఎంలు సీహెచ్.నర్సయ్య, ఎం.యాకలక్ష్మి, అమ్మ ఆదర్శ కమిటీల చైర్‌పర్సన్‌లు మేకల సునీత, కర్కాని శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, ఎంపీడీఓ సునీత, ఎంఈఓ రాములునాయక్, ఏపీఎం కర్ణాకర్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ రాజేష్, ఏపీఎం మైసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి

చివ్వెంల(సూర్యాపేట) : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి భావిపౌరులుగా ఎదగాలని మండల తహసీల్దార్ క్రిష్ణయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఏపీఎం రాంబాబు, హెచ్‌ఎం కళారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని వెలిశాల, తాటిపాముల గ్రామాలలో పాఠశాలల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులచే బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మండల పంచాయతీ అధికారి మారయ్య, వెలిశాల, తాటిపాముల పాఠశాలల హెచ్‌ఎంలు కె.అశోక్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, సరిత, సీహెచ్.సోమయ్య, శ్రవణ్‌కుమార్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుస్తులు అందజేస్తున్న జెడ్పీటీసీ అనిత, అధికారులు



తిరుమలగిరిలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ



అర్వపల్లి ఎమ్మార్సీలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రేణుక, అధికారులు



అర్వపల్లి : తిమ్మాపురంలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం వర్దెల్లి కృష్ణయ్య



ఆత్మకూర్(ఎస్) : కందగట్లలో నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ సీఈఓ అప్పారావు



చివ్వెంల(సూర్యాపేట) : దుస్తులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్